


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 134 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | సోమవారం 19 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 134 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | MON 19 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

పెన్ పవర్ డెస్క్: భారత్ వంటి ఇతర దేశాల్లో కృత్రిమ మేధ సేవల కోసం అమెరికన్ వనరులను ఉపయోగిం చడాన్ని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫామ్‌లు అమెరికా భూభాగంపై ఇక్కడి విద్యుత్తును ఉపయోగించి పనిచేస్తున్నాయని.. కానీ, భారత్ వంటి దేశాల్లో పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఓ అమెరికన్ ఛానల్‌లో

వివరాలు 2లో..



## బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

- ఇండిగో విమానానికి బాంబు బెదిరింపుతో కలకలం
- ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా వెళుతుండగా లక్నోకు మళ్లింపు
- విమానం టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై బెదిరింపు నోట్
- ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని వెల్లడి
- బాంబ్ స్క్వాడ్‌తో విమానంలో విస్తృత తనిఖీలు

వివరాలు 2లో..

# ఏపీ రాజధాని అమరావతే

- ఆయన బెంగళూరులో ఉంటే అదే రాజధాని అవుతుందా?: సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం
- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా? మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటువంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**ఏపీ రాజధాని అమరావతే**

రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా

వివరాలు 2లో..



## నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి

- అమ్ముడుపోయిన 'కోటరీల' మధ్య 'బందీలుగా' ఉన్న నాయకులారా ఆలోచించుకోండి: విజయసాయిరెడ్డి
- ప్రజా నాయకులకు విజయసాయిరెడ్డి సంచలన హెచ్చరిక
- వెనెజువెలా అధ్యక్షుడి ఉదంతాన్ని గుర్తు చేసిన వైనం
- అమ్ముడుపోయిన కోటరీల వల్ల ప్రమాదమని వ్యాఖ్య
- కోటరీల మధ్య నేతలు బందీలుగా ఉన్నారంటూ ఘాటు విమర్శ

పెన్ పవర్ డెస్క్:రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ప్రజా నాయకులు తమ చుట్టూ ఉన్న కోటరీల మధ్య బందీలుగా ఉన్నారని, భవిష్యత్తులో వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.వెనెజువెలాలో భారీ ప్రజాదరణ ఉన్న అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికా సులువుగా ఎత్తుకుపోయిందని గుర్తు చేశారు. అధ్యక్షుడి చుట్టూ ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు అమ్ముడుపోవడమే దీనికి కారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారీ సైన్యం, యుద్ధ విమానాలు ఉన్నా ఎలాంటి ప్రతిఘటన లేకుండా ఇది జరిగిందంటే దానికి కారణం "వారంతా అమ్ముడు పోవటమే కదా" అని ట్వీట్ చేశారు.

వివరాలు 2లో..

# ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు

## ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం

- ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు
- దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు
- ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు
- ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం
- తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు
- ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను నమ్మించి మోసం చేశాడని, ద్రోహానికి పాల్పడ్డాడని అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన హామీలను నమ్మి తాము రోడ్లపైకి వస్తే, ఆయన తమను ఫూల్స్ ని చేశాడని, మాట మార్చి తమను

వివరాలు 2లో..



వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే,

# ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- వైసీపీ నేతలపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి ఫైర్
- వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులుముతున్నారంటూ ఆగ్రహం
- పల్నాడు ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- కుట్రల వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పంట భూములకు సాగునీరు పారుతోందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడులో ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి

వివరాలు 2లో..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సత్యమేవ జయతే

## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

### చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

- ఆర్టీఐ కమిషన్‌కు నూతన నియామకాలు.. ఐదుగురు కమిషనర్ల ఎంపిక
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్
- ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులకు గవర్నర్ ఆమోదం
- నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథు లను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ)

వివరాలు 2లో..

# ఆరుగురు మావోయిస్టులు మృతి

## కొనసాగుతున్న ఎదురు కాల్పులు..

పెన్ పవర్ డెస్క్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసు బలగాలకు మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. కాల్పుల్లో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. నేషనల్ పార్క్ అడవుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, పశ్చిమ సబ్ జోనల్

వివరాలు 2లో..



## సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర..

# పేదల ఆకలి తెలిసిన నాయకుడు



- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద నివాళులర్పించిన నందమూరి కుటుంబం
- సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారన్న బాలకృష్ణ
- బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్న బాలయ్య
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే టీడీపీ ముందుకు సాగుతోందని వెల్లడి

వివరాలు 2లో..




## ప్రైవేట్ స్కూల్ ఫీజులు ఎలా పడితే అలా పెంచితే కుదరదు..

### త్వరలో కొత్త చట్టం

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజుల పెంపుపై కళ్లెం వేసేందుకు సిద్ధమైంది ప్రభుత్వం. ఎలా పడితే అలా పెంచి విద్యార్థుల ను, తల్లిదండ్రు లను ఇబ్బందులకు గురిచేయకుండా కట్టడి చేయనుంది. అందులో భాగంగా కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. ఫీజులు ఏటేటా పెంచకుండా రెండేళ్లకు ఒకసారి 8 శాతం లోపు పెంచుకునేలా చట్టం తీసుకురా నుంది.ఫీజుల పెంపు కోసం రాష్ట్ర ఫీ రెగ్యులేటరీ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. 8 శాతం లిమిట్ కు లోబడి పెంచేందుకు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బ్రేకులు ఫెయిల్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. కానీ ఆయన శ్రమను ప్రజలు గుర్తిస్తున్నారు కానీ ఎమ్మెల్యేలు మాత్రం గుర్తించడం లేదు.ఎక్కువ మంది శాసనసభ్యులు తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటూ హెచ్చరికలు చేస్తున్నప్పటికీ వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు నిజంగా దోపిడీకి దిగుతున్నారన్న విమర్శలు సొంత పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి. గతంలో ప్రధాన మీడియా ద్వారా వచ్చే విమర్శలు.. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయి.

**మందలించారంటూ...**

ఇటీవల మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన నివేదిక మేరకు దాదాపు 48 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదని స్పష్టం చేసింది. అయితే వారిని చంద్రబాబు హెచ్చరించినట్లుగా వార్తలు వచ్చినప్పటికీ ఎమ్మెల్యే పనితీరు మాత్రం గాడిన పడలేదన్నది వాస్తవం. ఎందుకంటే ప్రతి పనికీ పర్సంటేజీలు. ప్రతి కార్యక్రమంలో అవినీతి. సొంత పార్టీ నేతలను కూడా వారు వదలకుండా దోపిడీకి తెరతీస్తున్నారన్న విమర్శలున్నాయి. చంద్రబాబు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల, లోకేశ్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఎమ్మెల్యేలు కొందరు నిర్భీతిగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం పార్టీలోనే జరుగుతుంది.

**అనేక మంది ఎమ్మెల్యేలపై...**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య తలెత్తిన వివాదంలోనూ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొలికపూడి శ్రీనివాసరావు ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అయినా సరే ఆయనను పిలిచి మందలించిన సందర్భం లేదు. అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్ ప్రసాద్ విషయంలో కానీ, ఉత్తరాంధ్ర జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై అక్కడి కార్యకర్తలే నేరుగా ఆరోపణలు చేస్తున్నారు. అయినా పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరుతో పార్టీ బాగా డ్యామేజీ అయింది. ఇక రానున్న కాలంలో ఇలాంటి మెతక వైఖరిని అవలంబిస్తే మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ కి నష్టం తప్పదన్న సంకేతాలు ఆ పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి.

# నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి

- మొదటి పేజి తరువాయి

ఈ ఉదంతాన్ని ఉదాహరణగా చూపుతూ, “అమ్ముడు పోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి!“ అని ఆయన తన పోస్టులో ఘాటుగా హెచ్చరించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.విజయసాయిరెడ్డి గతంలో పార్టీకి రాజీనామా చేసే సమయంలో, జగన్ పై విమర్శలు చేయడం తెలిసిందే. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయనను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో, వెనెజువెలా ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, విజయసాయిరెడ్డి “కోటరీ“ అంటూ ట్వీట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

- మొదటి పేజి తరువాయి

ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# ఏపీ రాజధాని అమరావతే

- మొదటి పేజి తరువాయి

గర్వంగా, కాలర్ ఎగరేసి ‘అమరావతి’ అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని“ అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

**యుగపురుషుడికి నివాళి**

ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. “ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు“ అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం**

ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. “ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనును ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం“ అని వివరించారు.

**భూ హక్కులకు తిరుగులేని భరోసా**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. “గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం“ అని ఆయన హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. “దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా ‘క్రెడిట్ చోరీ‘ అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే“ అని ఆయన విమర్శించారు.

**జలయజ్ఞానికి పునరంకితం**

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. “ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం“ అని ప్రకటించారు.

**శాంతిభద్రతలపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. “రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు.

ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం“ అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం**

కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. “కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది“ అని భరోసా ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. “దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష“ అని తన ప్రసంగాన్ని ముగించారు.

## బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఇండిగో విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన బెదిరింపుతో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ నుంచి బెంగాల్ లోని బాగ్డోగ్రా వెళుతున్న విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో సహా మొత్తం 238 మంది ఉన్నారు.

వివరాల్లోకి వెళితే, ఇండిగో విమానం 6జు-6650 ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బాగ్డోగ్రాకు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు చేతితో రాసిన బెదిరింపు నోట్‌ను సిబ్బంది గుర్తించారు. వెంటనే పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ూుజ)ని ఉదయం 8:46 గంటలకు అప్రమత్తం చేశారు. అధికారుల సూచన మేరకు విమానాన్ని సమీపంలోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఉదయం 9:17 గంటలకు విమానం లక్నోలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం విమానాన్ని వెంటనే ఐసోలేషన్ బేకు తరలించి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. సమాచారం అందుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పందించింది. ప్రయాణికుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపింది. ప్రయాణికులకు తాత్కాలికంగా అసౌకర్యం కలగకుండా ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని సంస్థ ప్రతినిధి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర.. పేదల ఆకలి తెలిసిన నాయకుడు

దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కుమారుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, సుహాసిని తదితరులు పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన చెరగని ముద్ర వేశారని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాలకృష్ణ, ఎన్టీఆర్ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. “మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం. ఆ లక్షణాలు ఎన్టీఆర్‌లో పుష్కలంగా ఉన్నాయి. సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయలేని పాత్రలు చేసి, నటనలో పరకాయ ప్రవేశంతో ఎన్నో ప్రయోగాలు చేశారు“ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాల్లో సంచలనం సృష్టించారని, రాజకీయాలను కొందరికే పరిమితం కాకుండా అందరికీ చేరువ చేశారని తెలిపారు.

పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు కాబట్టే బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని బాలకృష్ణ అన్నారు. అప్పట్లో ఆయన తీసుకొచ్చిన పథకాలే ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని చెప్పారు. తెలుగు గంగ, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులతో ప్రజలకు మేలు చేశారని, ఆయన స్ఫూర్తితోనే టీడీపీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని, తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు.

## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

- మొదటి పేజి తరువాయి

వైట్ హౌస్ మాజీ ప్రధాన వ్యూహకర్త స్టీవ్ బానన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో నవారో ఈమేరకు వ్యాఖ్యలు చేశారు.“భారత్‌లో ఏఐ సేవల కోసం అమెరికన్లు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారు? చాట్‌జీపీటీ అమెరికా గడ్డపై పనిచేస్తోంది. ఇక్కడి విద్యుత్తును ఉపయోగిస్తోంది. కానీ, భారత్, చైనా ఇలా ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో పెద్దఎత్తున వినియోగదారులకు సేవలు అందిస్తోంది” అని నవారో వ్యాఖ్యానించారు. అదే విధంగా అమెరికాలో వ్యవసాయ భూముల కొనుగోళ్లపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ సంస్థలు స్థానిక వ్యవసాయ భూములను వాస్తవ ధర కంటే పది రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి ధోరణులు అమెరికాలో ఆహార ధరల పెంపునకు కారణం కావొచ్చన్నారు.

అమెరికా (ఖూూా)తో వాణిజ్యం, రష్యాతో కొనసాగిస్తున్న విధానాలపై భారత్‌ను లక్ష్యంగా చేసుకుని నవారో గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికా ఉద్యోగాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని, ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని పోషిస్తోందని నోరు పారేసుకున్నారు. భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా (=బంంఖు) నుంచి తాము చమురు కొనుగోలు చేస్తోంది కేవలం ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది.

## వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే, ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- మొదటి పేజి తరువాయి

ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణకు రాజకీయ రంగు పులిమి, టీడీపీపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్, దౌర్జన్యాలతో పల్నాడు ప్రాంతం వల్లకాడుగా మారిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది భయంతో ఊరు విడిచి పారిపోయారని గుర్తుచేశారు. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే జగన్ ఐదేళ్ల పాలనలో 12 మందిని హత్య చేశారని, వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ కోసం తవ్విన గుంతల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బాధితులను పరామర్శించడానికి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పల్నాడుకు వస్తే, ఆయనను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గతంలో ఊరు విడిచి వెళ్లిన వారంతా ధైర్యంగా తిరిగి గ్రామాలకు వస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక పల్నాడు రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామని, పొలాలకు నీటిని అందిస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నదే చంద్రబాబు ఆశయమని అన్నారు.

వైసీపీ కుట్రపూరిత, విధ్వంసకర రాజకీయాల వల్లే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా వారికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీ వైసీపీ అని, తెలుగోడి

ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందని ఆరోపించారు. గ్రామాల్లో జరిగే హత్యలకు రాజకీయ రంగు పులిమి, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తూ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, దీనికి ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ లేని పల్నాడును నిర్మించి, ప్రతి రైతు కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి పునరుద్ఘాటించారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులు ఎలా పడితే అలా పెంచితే కుదరదు..

- మొదటి పేజి తరువాయి

మాత్రమే అనుమతి ఉంటుంది. ఒక స్కూలుకు ఫీజు నిర్ణయించే ముందు ముఖ్యమైన డాక్యుమెంట్లు, స్కూల్ కు వస్తున్న రెవెన్యూ, ఆదాయం, ఖర్చుల వివరాలను పరిశీలించి కమిటీ అనుమతించనుంది. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఫీజుల పెంపు నియంత్రణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి చేరింది. వచ్చే కేబినెట్ మీటింగ్ లో దీనిపై చర్చించనున్నారు. రాష్ట్రంలో ఉన్న11 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఎక్కువ భాగం ఉన్న బడ్జెట్ స్కూల్స్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఏడాదికి 5 శాతం చుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. రెండు సంవత్సరాలకు ఒకసారి ఎనిమిది శాతం ఫీజు పెంపుదల అనేది ఆమోదయోగ్యం కాదని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చెబుతోంది. పెరుగుతున్న ధరలు, ఖర్చులు, టీచర్లు, సిబ్బంది జీతాల పెంపుదల.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఏడాదికి ఒకసారి 5 శాతం ఫీజులు పెంచుకునేలా అనుమతివ్వాలని కోరుతున్నాయి. తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో, ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులను నిర్ణయించే తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ తరహాలో, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి 10 నుండి 15 శాతం ఫీజు పెంపును సిఫార్సు చేసింది.ఫీజు పెంపు కోసం, రాష్ట్ర స్థాయిలో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. ఈ కమిటీలో సీనియర్ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, పాఠశాల నిర్వహణ సభ్యులుగా ఉండాలని సూచించింది.

కలెక్టర్ నేతృత్వంలో జిల్లా వారీగా ఫీజు నియంత్రణ కమిటీని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. కన్జ్యూమర్ ఇండెక్స్ ను పరిగణనలోకి తీసుకుని ఫీజు పెంపు ప్రతిపాదించడమే కాకుండా, కమిషన్ మూడు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని సూచించింది.

## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు

- మొదటి పేజి తరువాయి

నట్టేట ముంచాడని ఆవేదన చెందుతున్నారు.ఇరాన్‌లో ఆర్థిక సమస్యలపై మొదలైన ఆందోళనలు ప్రభుత్వ మార్పు డిమాండ్‌తో ఉద్ధృతంగా మారినప్పుడు, ట్రంప్ సోషల్ మీడియా వేదికగా నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. “త్వరలోనే సహాయం అందుతుంది“ అని, శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీంతో అమెరికా సైనిక చర్య తీసుకుంటుందనే ఆశతో చాలామంది నిరసనల్లో పాల్గొన్నారు.అయితే, ఇరాన్ ప్రభుత్వం ఈ నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసింది. స్నైపర్ ఫైరింగ్, మెషీన్ గన్లతో జరిపిన దాడుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని (దాదాపు 15,000 మంది మరణించారని అంచనా) నివేదికలు వచ్చాయి. అయితే, ట్రంప్ తన వైఖరిని మార్చుకుని, ఇరాన్ ప్రభుత్వం హత్యలు ఆపేస్తామని హామీ ఇచ్చిందని, సైనిక చర్య ఉండదని ప్రకటించారు. ఈ పరిణామంతో నిరసనకారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.ట్రంప్ చర్యలపై ు×వీజు పత్రికతో పలువురు ఇరానియన్లు తమ ఆవేదనను పంచుకున్నారు. “ఈ 15,000 మరణాలకు ట్రంపే బాధ్యుడు. ఆయన పోస్టులు చూసే చాలామంది రోడ్లపైకి వచ్చారు“ అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అన్నారు. “ట్రంప్ మమ్మల్ని యుద్ధంలో బలిపశువులుగా వాడుకున్నారు. మా కాళ్ల కింద నుంచి నేల లాగేశారు“ అని మరికొందరు ఆరోపించారు.

వాస్తవానికి, దేశంలో కరెన్సీ విలువ పడిపోవడం, ధరల పెరుగుదల వంటి ఆర్థిక సమస్యలతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అయితే, ఇవి క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా మారాయి. ఇరాన్ అధికారులు మాత్రం ఈ నిరసనలను అమెరికా కుట్రగా అభివర్ణిస్తున్నారు. ట్రంప్ తీరుతో ఇరాన్ ప్రజల్లో ఆయనపై తీవ్ర అపనమ్మకం నెలకొంది.

## ఆరుగురు మావోయిస్టులు మృతి

- మొదటి పేజి తరువాయి

బ్యూరో ఇన్‌ఛార్జి సున్నం చంద్రయ్య ఎలియాస్ పాపారావు.. నేషనల్ పార్క్ ఏరియా కమిటీ చీఫ్ దిలీప్ బెడ్జా ఉన్నారని నిఘావర్గాలకు సమాచారం అందడంతో బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ చీఫ్ దిలీప్ బెడ్జా సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్ తెలిపారు. ఓ మహిళా మావోయిస్టు సహా నలుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో దిలీప్ బెడ్జా ఉన్నట్లు గుర్తించారు. అదే ప్రాంతంలో ఇవాళ జరిగిన ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, 303 రైఫిల్, ఇన్సాస్, రైఫిల్‌తో పాటు భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# జిల్లా మహిళా పోలీసు కు జిల్లా ఎస్పీ రివార్డ్



**రాజమహేంద్రవరం పెన్ పవర్, జనవరి 18:**తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఏ. జయ శాంతి విధులు ముగించుకుని తన బిడ్డతో కలిసి వెళుతుండగా, సామర్లకోట నుంచి కాకినాడ వెళ్లే దారిలో అంబులెన్స్ ట్రాఫిక్ లో నిలిచిపోయింది. ఆమె పని చేస్తున్న రంగంపేట పోలీస్ స్టేషన్ పరిధి కాకపోయినప్పటికీ, తన డ్యూటీ సమయం కాకపోయినా, తన బిడ్డను ఎత్తుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి విధులను నిర్వర్తించడం జరిగింది. ఉద్యోగం పట్ల ఆమెకున్న అంకిత భావం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తూర్పుగోదావరి జిల్లా పోలీసులకు ఆమెకు సోషల్ మీడియా ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ ప్రకటించారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 18.**దేశానికి విశేష సేవలందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ఇవ్వాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజకీయరంగంలో సామాన్యులకు సైతం అవకాశాలు కల్పించి నాయకులుగా తయారుచేసిన ఘనత మహానేత ఎన్టీఆర్ కు దక్కిందని శ్రీనివాస్ అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం తాడేపల్లిగూడెం మండలం పెదతాడపల్లి కూడలి, పట్టణంలోని శేష్ మహల్ రోడ్డు కూడలి లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి 40 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 9 నెలల్లో ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని,దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించారని అన్నారు. కిలో బియ్యం రెండు రూపాయల పథకం ద్వారా పేదలకు అన్నం పెట్టారని, దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. రాజకీయమంటే గొప్ప గొప్పవాళ్ళకి తప్ప సామాన్యుడికి సాధ్యం కాదనే రోజుల్లో సామాన్యుడు సైతం రాజకీయనేతగా ఎదిగే విధంగా ఎన్టీఆర్ రాజకీయాలను సమూలంగా మార్చి వేశారని అన్నారు.తాను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక కావటం ఎన్టీఆర్ వేసిన పునాది వల్లే



సాధ్యమైందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, సూపర్ సిక్స్ హామీలు తదితర కార్యక్రమాలన్నీ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పూర్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, అడపా ప్రసాద్, వర్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, వాడపల్లి సుబ్బరాజు, మద్దిపాటి ధర్మేంద్ర, పోతుల అన్నవరం, పరిమి సురేష్, ఒట్టికూటి అబ్బు, కరుటూరి గోవిందు,దాసరి అప్పన్న, బలుసు లక్ష్మణరావు, వెంకటరత్నం, పాలూరు వెంకటేశ్వరరావు, ఉడతా బాలాజీ, గుండుమోగుల సురేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పట్ట పగలే విద్యుత్ వెలుగు పట్టించుకోని సంబంధిత అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 18:**విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపం గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యను పంచాయతీ సిబ్బంది కార్యదర్శులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలోని రాపాక మెయిన్ రోడ్ లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూ ఉండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృధా అవుతున్నది దీనికి ఫలితంగా గ్రామపంచాయతీ తీవ్రంగా నష్టపోతున్నాయి ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్ ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపంతో పంచాయితీ ఆదాయానికి గండిపడుతుంది జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి కానీ అలా జరగడం లేదు దీంతో గ్రామపంచాయతీలకు వేల రూపాయలు బిల్లులు వస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి ఆన్ ఆఫ్ స్విచ్ లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలుగుఖ్యాతి దివ్యతేజం ఎన్టీఆర్

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

## ఎన్టీఆర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**గంగవరం/ రాజవొమ్మంగి, పెన్ పవర్ జనవరి 18 :**తెలుగుఖ్యాతిని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు.రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు జాతికి మరువలేని చిరస్థాయి స్వరం అని కొనియాడారు. అప్పటికే రాజకీయ రంగంలో ఎదురులేని శక్తిగా ఉన్న పార్టీలను మట్టికరిపించి, తెలుగుదేశం పార్టీని స్థాపించి, అతి తక్కువ కాలంలోనే పసుపు జెండాను రెపరెపలాడించిన చరిత్ర ఆయనకే సొంతమన్నారు. కోట్లాది తెలుగు ప్రజలకు "ఎంటీవోడు"గా, మహిళలకు "అన్నగారు"గా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.1996 జనవరి 18న ఎన్టీఆర్ కన్నుమూసి మూడు దశాబ్దాలు గడిచినా, ఆయన పేరు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా తెలుగు ప్రజల హృదయాల్లో మారుమోగుతూనే ఉందన్నారు. తెలుగునాట సినిమా అన్న భావనకే ఎన్టీఆర్ ప్రతీకగా మారిపోయారని, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వంటి పాత్రలను వెండితెరపై సాక్షాత్తుగా ఆవిష్కరించిన తీరు చిరస్మరణీయమన్నారు. ఆ పాత్రలు తెలుగు ప్రజల సాంస్కృతిక చైతన్యంలో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలిపారు.

తెలుగు సినిమాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు పరిమితంగా ఉన్న కాలంలోనే, తెలుగు భాష, ఆత్మగౌరవం, గుర్తింపులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆమె కొనియాడారు. తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నాటుతూ, వారికి ప్రత్యేకమైన సాంస్కృతిక, రాజకీయ స్వరాన్ని అందించిన ఎన్టీఆర్ కృషి అమోఘమన్నారు.

ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలు నేటికీ అజరామరంగా నిలిచాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఐ సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ ముప్పన దింబ కేశవ, ఏఎంసి డైరెక్టర్ గట్టి మాణిక్యం, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, కె. సత్యసుందరం, విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రపు అప్పారావు, ఎం. మోహన్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దేశానికి విశేష సేవలను అందించన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 18.**తాడేపల్లిగూడెం మహనీయులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెద్ద తాడేపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, మరియు తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట భీమశంకరరావు (తాతాజీ), సర్పంచ్ పోతుల అన్నవరం, సొసైటీ అధ్యక్షులు సురేష్, బండి శ్రీనివాస్, రామగాని సత్యనారాయణ, ఆరాధ్యులు అంజి, గున్నూరి అప్పారావు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాపవరం సెంటర్లో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి..

## కాపవరం తెలుగు తమ్ముళ్లు ఘన నివాళి..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 18:** కోరుకొండ మండలం కాపవరం సెంటర్లో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నందమూరి తారకరామారావు విగ్రహానికి కాపవరం తెలుగు తమ్ముళ్లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీను మాట్లాడుతూ సినీ రంగంలోనూ రాజకీయ రంగంలోనూ నందమూరి తారక రామారావు తిరుగులేని వ్యక్తిని ఆయన మన మధ్య లేకపోయినా ప్రజల మనసులో ఇప్పుడు ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి శ్రీను, కట్టా సత్తిబాబు, మారిశెట్టి రమణ,పచ్చరి వెంకటరమణ, వల్లేపల్లి దుర్గారావు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి



**గంగవరం, పెన్ పవర్, జనవరి 18:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలంలో కూటమి నాయకులు, కార్యకర్తలు గంగవరం రామాలయంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు రాష్ట్రాల ముద్దుబిడ్డ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజాహిత పాలన, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కూటమి నాయకుల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఆముదలబంధ ఎంపీటీసీ పండా ఆదినారాయణ,అలాగే సీనియర్ నాయకులు కొమ్మ న. చిన్నారావు, నాగూర్, శేషు, మాజీ ఎంపీటీసీ కుంజం బుల్లియమ్మ, సారపు సత్యవేణి, టీడీపీ నాయకులు కనిగిరి సుభాష్, బైరా కృష్ణ, యెలుబండి రాఘవరెడ్డి, కనిగిరి నాని, దువ్వా అప్పలరెడ్డి, కోటం చింతలయ్య, పీరు స్వామిరెడ్డి, మడకం బుల్లిదొర, పామర్తి వీరబాబు పాల్గొన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు కుంజం శిద్దు సహా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తెలంగాణ అల్లుడికి ఆంధ్రా అత్తా మామల 96 రకాల పిండి వంటల విందు





**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 18**ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామానికి చెందిన పైడి కృష్ణారావువిజయలక్ష్మి దంపతుల కుమార్తె జ్యోతిని హైదరాబాద్ (శంషాబాద్)కు చెందిన కిషోర్‌తో ఇటీవల వివాహం జరిపించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ అల్లుడు కిషోర్ ఆంధ్రప్రదేశ్‌కు రావడంతో కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించి అపూర్వంగా పండుగను జరుపుకున్నారు.జ్యోతి మేనమామ బొమ్మిడి అనిల్ కుమార్ నివాసంలో ఆదివారం కుటుంబ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపు 46 మంది కుటుంబ సభ్యులు హాజరై సందడి చేశారు. కొత్త అల్లుడికి ప్రత్యేక గౌరవంగా 96 రకాల పిండి వంటలతో ఘనమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం విశేషం.పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ సమ్మేళనం నిజమైన సంక్రాంతి సంప్రదాయాలను గుర్తు చేసిందని, ఇలాంటి ఆతిథ్యం తమకు మరచిపోలేని అనుభూతినిచ్చిందని తెలంగాణ నుంచి వచ్చిన జ్యోతి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబ అనుబంధాలు, పండుగ సంప్రదాయాలకు ఈ కార్యక్రమం నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

# తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్ కు ఘనమైన నివాళి

**సీతానగరం, పెన్ పవర్, జనవరి 18:** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ, వర్ధంతి వేడుకలును మండలంలోని సింగవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ నగర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగన చిన పోసియ్య మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచించి చేసిన పథకాలే ఈరోజు ప్రతి పేదవాడికి శ్రీరామరక్షగా ఉన్నాయని అందుకే ఎన్టీఆర్ ఎప్పటికీ కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా స్వర్గీయ ఎన్టీఆర్ చాటి చెప్పారని అన్నారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకంతో పేదలకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ పథకాల అమలుకు కూడా బీజం వేశారన్నారు.

ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎన్నో రాష్ట్రాలు అమలుచేశాయన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం కృషిచేశారన్నారు.

అటువంటి మహోన్నత నేత అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్యం భాస్కరరావు, పిండ్రా ఆదిరాజు, తమ్మిశెట్టి ప్రసన్నకుమార్, మల్లి బాబు, మర్రి అనిల్, చిటికెన అన్నవరం, అల్లం ప్రసన్నకుమార్, బిల్లా శీను, బత్తుల సత్యనారాయణ, చిట్రోతు రవికుమార్, ముగ్రం రాంబాబు, చెట్లపల్లి పిచ్చా రావు, తదితరులు పాల్గొన్నారు.



# జీలుగుమిల్లి లో జనవాణి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 18 ;** జీలుగుమిల్లి లో మంగళవారం జనవాణి కార్యక్రమం లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొంటారని ఎంపీడీవో కే వెంకటలక్ష్మి తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిలుగు మిల్లిలో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే బాలరాజు ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమం నిర్వహించడం ఉన్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ జనవాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

# నేటినుండి పశు వైద్య ఆరోగ్య శిబిరాలు




**వై రామవరం, పెన్ పవర్,జనవరి 18 :** పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు మండలంలో నేటి నుండి పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ యు వీరేంద్ర తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఈనెల 19వ తేదీ నుంచి 31 తేదీ వరకు, వై రామవరం మండలంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాలలో గొర్రెలు, మేకలు, దూడలకు నట్టల నివారణ మందులు, ఎదకురాని, చూడు నిలవని పశువులకు అవసరమైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పశువులలో బొబ్బ వ్యాధి నివారణకు నిరోధక టీకాలు, పశువుల శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గేదెలు ఆవులకు 85 శాతం రాయితీపై బీమా పశుసంవర్ధక శాఖ అమలు చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తెలిపారు. గుర్తేడు మండలంలో కూడా ఈనెల 19 నుండి 29 వరకు ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి పశు వైద్యాధికారి యు వీరేంద్ర తెలిపారు.

# డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ

వైద్యరంగం విస్తరణకు డాక్టర్ రెడ్డి కృషి మరువలేనివి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 18.** తాడేపల్లిగూడెం కొబ్బరి తోట డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెం పట్టణం ఏలూరు రోడ్ లో శిరిడీ సాయి కళ్యాణ మండపంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు డాక్టర్ రెడ్డి ఆత్మీయ కుటుంబ సభ్యులు శిరిడి సాయినాధుని సత్సంగ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్యునిగా తాడేపల్లి గూడెం పట్టణానికి ఆయన చేసిన సేవలను పలువులు కొనియాడారు.

టూ టౌన్ లో వైద్యరంగం విస్తరణకు డాక్టర్ రెడ్డి కృషి మరువలేని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలంచర్ల సుబ్బారావు కింబర్లీ విద్యాసంస్థల అధినేత జంగా బాలాజీ, కీర్తిశేషులు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి సతీమణి వారి కుమారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సుచిత్ర రెడ్డి మాంటిసోరి రెడ్డి,గంధం స్కూల్ అధినేత గంధం సుధాకర్ , అడపా పానకాలు, గార్లపాటి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు

# అన్న ఎన్టీఆర్ సేవలు మరువలేనివి-కొవ్వాసు జగద్దీశ్వరి



**గోపాలపురం/పోలవరం,పెన్ పవర్ జనవరి 18**తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర క్రీడ ప్రాధికారిత సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి కొనియాడారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు పోలవరం నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్త పట్టిసీమ పాత పట్టిసీమ గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి జగదీశ్వరి టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ ను ఉద్దేశించి మాట్లాడారు.ఆంధ్రాలో మారుమూల గ్రామంలో జన్మించిన అన్న ఎన్టీఆర్ సినీ రంగ ప్రవేశం చేసి ఆంధ్రులఖ్యాతిని ఉమ్మడి రాష్ట్రంలో ఇనుమడింప చేశారన్నారు.పౌరాణిక,సాంఘిక తదితర చిత్రాల్లో కథానాయకుడిగా ఎన్నో చిత్రాలు నిర్మించి తెలుగువారి ఖ్యాతిని దశదిశల వ్యాపింప చేశారన్నారు.ఆ సమయంలో రాష్ట్రంలోని ప్రజలు పడుతున్న ఇబ్బందిని గ్రహించి తెలుగు దేశం పార్టీని స్థాపించారన్నారు.ఆ పార్టీ దినదిన అభివృద్ధి చెందిందన్నారు.పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే ప్రజల అభిమానాన్ని చూరగొని ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించారన్నారు.ఎన్టీఆర్ హయాంలో మారుమూల గిరిజన గ్రామాలు సైతం అభివృద్ధికి నోచుకున్నాయన్నారు.కనీస సౌకర్యాల్లో భాగంగా రహదారులు,గృహాలు,విద్యుత్ దీపాలు వంటివి లేక మారుమూల గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు.అన్న ఎన్టీఆర్ చొరవతో ఆ గ్రామాలకు అప్పట్లో కనీస వసతులు కల్పించబడ్డాయన్నారు.ఆ రహదారులు,గృహాలు నేటికి మారుమూల గిరిజన గ్రామాల్లో నిదర్శంగా నిలుస్తున్నాయన్నారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 18** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు.ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి బీజం వేసి ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారన్నారు.ముఖ్యంగా మహిళల,మారుమూల గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశారని కొనియాడారు.అటువంటి మహోన్నతమైన వ్యక్తిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అలాగే సినీ కళా రంగానికి వన్నె తెచ్చిన కథానాయకుడిగా అభివర్ణించారు.ఈ సందర్భంగా గోపాలపురంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జ్యేష్ట శ్రీధర్,రొంగల సత్యనారాయణ,బూరెడ్డి వాసన తదితరులు పాల్గొన్నారు.

వెదుళ్లకుంట గ్రామంలో యంట్రప్రగడ మంగారావు,జ్యేష్ట శ్రీనివాసరావు,జొన్నలగడ్డ బాలకృష్ణ,జ్యేష్ట సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.అలాగే చిట్యాల గ్రామంలో సొసైటీ అధ్యక్షులు గద్దె హరిబాబు,నూతంగి దొరబాబు అధ్వర్యంలో వేళ్ళచింతలగూడెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము అధ్వర్యంలో జగన్నాధపురం గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పసుమర్తి రాఘవ కాట్రగడ్డ సురేష్ తదితరుల అధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# సంక్రాంతి ముగ్గుల పోటీలకు విశేష స్పందన

## ఐక్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు బహుమతుల ప్రదానం





**గంగవరం, పెన్ పవర్, జనవరి 18:**గంగవరం మండల కేంద్రంలోని సినిమా హాల్ కాలనీ వద్ద ఐక్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కుంజం రాంబాబు దంపతుల నేతృత్వంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపిటిసి కోసు బుల్లియ్యమ్మ, జనసేన మండల అధ్యక్షులు కుంజం సిద్ధు, పీసా ఉపాధ్యక్షులు శివరామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు మొదటి మూడు బహుమతులను ముఖ్య అతిథులు అందజేశారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి...



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 18**: ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు జర్త. వెంకటరమణారెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి. తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా అడ్డతీగల మండలం కేంద్రంలో తెలుగుదేశం జండా ఆవిష్కరించారు, అనంతరం వక్తలు మాట్లాడుతూ అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు అటు సినిమ రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోని, అశేష ప్రజాభిమానం పొంది,మన తెలుగువారికి గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి, మన నాయకుడు స్వర్గీయ నందమూరి. తారక రామారావు అని , వారి ఆశయాలకు, సిద్ధాంతాలకు, క్రమశిక్షణ,అనుగుణంగా మన తెలుగుదేశం పార్టీ నాయకులు నడియడాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల మాజీ పార్టీ అధ్యక్షులు వంక. సతీష్ గౌడ్, ఎడ్ల. శ్రీనివాస్, ఆడారి. నాగబాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వడ్డే. రాంబాబు, సీనియర్ నాయకులు జుజ్జవరపు. శ్రీనివాస్ చౌదరి,కేసనకుర్తి. ఆనందరావు, బిత్తర. భూదేవి, దొమ్మేటి. అప్పారావు, అట్ట. శ్రీను, మేడిశెట్టి. శ్రీనివాసరావు, నక్క.ప్రేమ్ కుమార్, నెరం. వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షులు ,చెక్క. అబ్బులు, అన్నం. అబ్బాయి రెడ్డి, చదల. చితుకుల రెడ్డి, సాలమర్తి. వీరపురెడ్డి, బూత్ ఇన్చార్జులు, బిత్తర.అనిల్ కుమార్, సింగోజి. శ్రీను, కొల్లాబత్తుల. సురేష్, మహిళా నాయకులు, చెక్క. వరలక్ష్మి, చింటోజి. బాపనమ్మ, పార్టీ సీనియర్ నాయకులు దెబ్బకోట. ముసలయ్య, వేగి. కృష్ణ, బీరా. బాలయోగి, గొర్ల. సాగర్, సాకేటి. రాజు, కొమలి. తాతారావు, కింగ్ మంత్. సురేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 18:**తాళ్ళపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2004-2005 సంవత్సర పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వారికి విద్యాభోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ఎదిగిన స్థాయిని బట్టి ఆనందం వ్యక్తం చేశారు. మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు మాట్లాడుతూ చదివినప్పటి సంగతులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గూడా ప్రసాద్, ప్రకాష్, ఖాదర్ బాబు, ఎస్.వి.ఎల్.నారాయణ, శ్రీనివాస్, కాత్యాయనీ, స్వర్ణలత, సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సత్కరించిన పూర్వ విద్యార్థులు




**పోలవరం, పెన్ పవర్, జనవరి 18:**పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పాత పట్టిసీమ జిల్లా పరిషత్ హై స్కూల్లో 2008-2009 పదవ తరగతి విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉపాధ్యాయలు మూర్తి, పోసిబాబు, ఈశ్వర్, సునీత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాత జ్ఞాపకాలను తలుచుకుంటూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయల అద్భుతమైన ప్రసంగాలతో, విద్యార్థుల ఆటపాటలతో తమ ఆత్మీయ స్నేహితులతో ఆనందంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు..

# దోసకాయపల్లి గ్రామంలో నందమూరి తారకరామారావు 30 వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన టిడిపి శ్రేణులు..

మార్ని రాము ఆధ్వర్యంలో



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 18:** కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు రాష్ట్రాల ప్రజల్లో హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహనీయులు తెలుగు చలనచిత్రలలో తనదైన శైలిలో అభిమానులు ప్రజలకు చెరగని ముద్ర వేసుకున్న నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా దోసకాయలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్నిరాము ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఖమ్మం లో జరిగే శత జయంతి ఉత్సవాలకు బయలుదేరి వెళ్లిన సిపిఐ శ్రేణులు




**తణతాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 18.** తాడేపల్లిగూడెం నుంచి సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు జిల్లా కార్య వర్గ సభ్యులు కలిశెట్టి వెంకటరావు నాయకత్వంలో తాడేపల్లిగూడెం ఆర్ టీ సి కాంప్లెక్స్ నుండి తరలి వెళుతున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో పురుడు పోసుకున్న సిపిఐ పార్టీ 2025 డిసెంబర్ 26 100 సంవత్రాలు పూర్తి అయినా సందర్భగా శత జయంతి ఉత్సవాలు ముగింపు సభ ఖమ్మం లో జరుగుతుంది అని అలాగే 5, లక్షలు మందితో ప్రదర్శన జరుగుతుంది అని అన్నారు. ఆనాటి నుండి యి నాటి వరకు భూమి కోసం, బుక్తి కోసం కష్ట జీవుల దోపిడీ నిరంతరం పోరాటం చేసిందని అన్నారు. పదవులు కోసం, ఓట్లు కోసం, అధికారం కోసం కాకుండా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ అన్నారు యింకో 100 సంవత్రాలు అయినా ఎర్ర జెండా ఎగురుతు వుంటాది అన్నారు ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం వడ్డాది మేరీ, నాగరాజు నాగలక్ష్మి, జగ్గు సీత, స్వర్ణకుమారి, దానెమ్మ,గంజి రాజు, కోనా గొల్లయ్య, సనపల శ్రీనివాస్, ఎర్రం శెట్టి శాంతా మణి,, పతివాడ గణపతి, షైక్ సుభాని పాల్గొన్నారు.

## డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ

వైద్యరంగం విస్తరణకు డాక్టర్ రెడ్డి కృషి మరువలేనివి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 18.** తాడేపల్లిగూడెం కొబ్బరి తోట డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెం పట్టణం ఏలూరు రోడ్ లో శిరిడీ సాయి కళ్యాణ మండపంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు డాక్టర్ రెడ్డి ఆత్మీయ కుటుంబ సభ్యులు శిరిడి సాయినాధుని సత్సంగ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్యునిగా తాడేపల్లి గూడెం పట్టణానికి ఆయన చేసిన సేవలను పలువులు కొనియాడారు. టూ టౌన్ లో వైద్యరంగం విస్తరణకు డాక్టర్ రెడ్డి కృషి మరువలేని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలంచర్ల సుబ్బారావు కింబర్లీ విద్యాసంస్థల అధినేత జంగా బాలాజీ, కీర్తిశేషులు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి సతీమణి వారి కుమారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర రెడ్డి మాంటిసోరి రెడ్డి,గంధం స్కూల్ అధినేత గంధం సుధాకర్ , అడపా పానకాలు, గార్లపాటి వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ స్ఫూర్తి తెలుగువారి గుండెల్లో సజీవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 18** తెలుగు వారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక కోటిపల్లి బస్టాండ్, గోదావరి గట్టు, 27వ వార్డు నందు గల ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దుబిడ్డ అన్న ఎన్టీఆర్ అని, సినిమా రంగాన్ని, రాజకీయ రంగాన్ని ఏలిన యుగ పురుషుడన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ముందుచూపుతో చేసిన పథకాలే ప్రతి పేదవాడికి శ్రీరామరక్షగా ఉన్నాయని ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని భారతదేశానికి తెలియజేసి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రారంభించారని ప్రతి పేదవాడికి కూడూ, నీడ, గుడ్డా ఉండాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాల చేసిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. అనంతరం నందమూరి తారక రామారావును జోహార్లతో స్మరించుకుంటూ వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సటి ప్రసాద్, కడియం మండలం తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లకు పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన, శీలం గోవింద్, నిమ్మలపూడి గోవింద్, బూర దుర్గాంజనేయులు, కొప్పిశెట్టి చిన్ని, బంగారు రాజు, నరసింహమూర్తి, ఏడాకుల వెంకటేశ్వరరావు, చలమూరు సత్యనారాయణ, కుంచె హనుమంతరావు, కుమారి, సింగవరపు సత్యనారాయణ, సుబ్బాయమ్మ, కక్కల రమేష్, కేత అప్పారావు, పుక్కళ్ల రాజు, సావాడ శ్రీనివాస్ రెడ్డి, కుసుమ, చిట్టిబోయిన శ్రీనివాస్, పీత వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పట్టుదలే టీడీపీ విజయానికి తారకమంత్రం






**సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమం ఖాయం**

**కిలో రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్**

**అన్న అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలను నెరవేర్చాలి**

**ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో మహమ్మద్ జమాల్ ఖాన్**

**చింతూరు, పెన్ పవర్ జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, యుగపురుషుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) పట్టుదల, అంకితభావమే టీడీపీ విజయానికి తారకమంత్రంగా నిలిచిందని చింతూరు టీడీపీ మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం చింతూరులోని టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ భౌతికంగా ప్రజల నుంచి దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన ఆశయాలు, చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు లేక మద్రాసీలు గా పిలవబడిన కాలంలో, ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేసి తెలుగు జాతికి గౌరవం తీసుకొచ్చారని పేర్కొన్నారు. తెలుగు జాతి యశస్సును దేశవ్యాప్తంగా చాటిన మహానేతగా ఎన్టీఆర్ నిలిచారని కొనియాడారు.

సినీ రంగంలో పౌరాణిక పాత్రలకు జీవం పోసిన ఎన్టీఆర్, శ్రీకృష్ణుడు, రాముడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని తెలిపారు. అలాగే సాంఘిక చిత్రాల్లో కథానాయకుడిగా, దుర్యోధనుడు, రావణుడు వంటి ప్రతినాయక పాత్రల్లోనూ ఔన్నత్యాన్ని ఆవిష్కరించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కిలో రూ.2ల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదలకు కడుపునిండా అన్నం తినే అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందని చెప్పారు. అలాగే దేశంలో తొలిసారిగా పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి అందజేశారని గుర్తు చేశారు. రేషన్ సరుకులు, పింఛన్లు సకాలంలో అందించిన గొప్ప నాయకుడిగా ఎన్టీఆర్ నిలిచారని తెలిపారు.

ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్న ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని జమాల్ ఖాన్ పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎండీ జహంగీర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓ. బిల్లునేని నరసింహారావు చౌదరి, సీనియర్ నాయకులు ఆకోజి నుకాచారి, తుర్రం చిన్న ముత్తయ్య, ఆనిగి చంద్రయ్య, మంగ వేణి, పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామ్, మార్కెట్ కమిటీ సభ్యుడు పి. సాల్మన్ రాజు, ఎస్కే జానీ, ఎండీ రియాజ్, జాఫర్, మాజీ సర్పంచ్ సోడే శ్రీను, బీజేపీ నాయకులు రమణ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చిన నాయకుడి 30వ వర్ధంతి ఘనంగా

### మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో





**కూనవరం,పెన్ పవర్,జనవరి 18.** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని తెదేపా మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు అధ్యక్షతన మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల వారి కోసం పార్టీని స్థాపించి,గెలిపించి సంక్షేమ ఫలాలకు నాంది పలికి దేశంలో ఎక్కడ లేనటువంటి రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలుచేసి పేద ప్రజల ఆకలని దూరం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడి గుండెల్లో కొలువయ్యాడని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్న రోగులకు పండ్లు,పాలు,రొట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో చెలికాని ఉమా, ఇంటి భాస్కరరావు,మోసం రాము, తోటకూరి వెంకటేశ్వరరావు, నోముల సత్యనారాయణ,గడ్డిపాటి ప్రసాద్,గడేసుల ప్రేమ్ చంద్,సోమక సత్యనారాయణ,కారం రత్తయ్య, ఆదినారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు తరాల వారసుల ఆత్మీయ సమ్మేళనం

### నారాయణపురంలో కుటుంబసభ్యుల సంక్రాంతి సంబరాలు



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 18:** సంక్రాంతి పండుగ సందర్భంగా నారాయణపురంలో ఒకే కుటుంబానికి చెందిన నాలుగు తరాల వారసులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. స్వర్గీయ ఎదురువలస దాలయ్య రత్నాలు కుటుంబానికి చెందిన కొడుకులు, కూతుళ్లు, మనుమలు, మునిమనుమలు కలిపి దాదాపు 46 మంది కుటుంబసభ్యులు ఆదివారం ఒకే వేదికపై కలిశారు.

ఉద్యోగ, వ్యాపార నిమిత్తం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబసభ్యులంతా పండుగ వేళ స్వగ్రామం నారాయణపురానికి చేరుకుని పరస్పర యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఆప్యాయంగా కలిసి సంక్రాంతి విందు భోజనాన్ని ఆస్వాదించారు.

ఒకేసారి నాలుగు తరాల వారసులు ఒకే చోట కలవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది నిజమైన సంక్రాంతి సంబరాలుగా భావిస్తున్నామని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమావేశం కుటుంబ బంధాల ప్రాధాన్యతను మరింత గుర్తుచేసిందని పలువురు అన్నారు.

## నందమూరి వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 18** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా రాజమండ్రి ప్రభుత్వ హాస్పిటల్ వద్ద సిటీ ఎమ్మెల్యే యువ నాయకులు ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పేషెంట్లకు పండ్లు, బెడ్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, కుడు,గుడ్డ, నీడ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కురుపుడు సత్తిబాబు మాట్లాడుతూ, బీసీలకు స్థానికంగా రిజర్వేషన్ తీసుకొచ్చి బీసీల రాజకీయ ఎదుగుదలకు కారణమ న్నారు. స్థానిక రిజర్వేషన్లు 24 శాతం తీసుకొచ్చి నందుకు బీసీల ఆరాధ్యదైవం నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగరాధ్యక్షులు మజ్జి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నారాయణపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో త్రయోదశి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 18** నారాయణపురం గ్రామంలో జాతీయ రహదారి పక్కన వేంచేసి ఉన్న భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో త్రయోదశి వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఈ సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను కమిటీ వెల్లడించింది.

జనవరి 19 (సోమవారం)
శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ పూజలు, ఉదయం సంకల్పం, విశ్వక్షేమ పుణ్యాహవాసం, దీక్షాధారణ.

జనవరి 20
స్వామివారికి కళ్యాణోత్సవం.

జనవరి 21
ప్రత్యేక ఆరాధన, పూర్ణాహుతి, చక్రస్థాపన.

జనవరి 22
స్వామివారి ఊరేగింపు.

జనవరి 23
ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం.

జనవరి 24
పూర్ణ యాగాహం.

జనవరి 25 (ఆదివారం)
అన్నసమారాధన.

ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## 19 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హైస్కూల్ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం



**పెన్ పవర్, ఉంగుటూరు, జనవరి 18:** ఉంగుటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం 20062007 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 19 సంవత్సరాల అనంతరం తాము చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను నెమరువేశారు.

పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడంతో హైస్కూల్ ఆవరణమంతా సందడిగా మారింది. కొద్దిసేపు పరస్పర యోగక్షేమాలు తెలుసుకుంటూ కుటుంబ విషయాలు చర్చించుకున్నారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా గౌరవించి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేస్తున్నట్లు పూర్వ విద్యార్థులు ప్రకటించారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థిగురువు అనుబంధాన్ని మరింత బలపరిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కళాకారులకు ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తాను..

**రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు దేవి గౌరీ శంకరుల రథోత్సవ ఈవెంట్ ప్రోగ్రామ్స్, కళాకారులకు కంబాల 4,80,000 విరాళం**



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 18:** కళాకారులు, కళలకు తాను ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తానని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో దేవి, గౌరీశంకరుల రథోత్సవాలు సందర్భంగా శనివారం రాత్రి నిర్వహించిన పలు ఈవెంట్స్ ప్రోగ్రామ్స్ లో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత గౌరీ సెంటర్లోని జబర్దస్త్ టీం, బుల్లెట్ భాస్కర్ ప్రోగ్రాంను సందర్శించి, తిలకించారు. ఈ ప్రోగ్రాంకు కంబాల శ్రీనివాసరావు 2లక్షల 30వేలు రూపాయలు, కళాకారులకు 20వేలు రూపాయలు విరాళం అందించారు. అనంతరం దేవి సెంటర్లోనే డీజే ఈవెంట్ ప్రోగ్రామును సందర్శించారు. ఈ ప్రోగ్రాంకు లక్ష 50వేలు రూపాయలు, కళాకారులకు 20వేలు రూపాయలు విరాళం అందించారు. అలాగే శివాలయం వద్ద నిర్వహించిన హరిచంద్ర నాటకాన్ని తిలకించారు. ఈ నాటకం వేసిన 12 మంది కళాకారులకు ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున 60,000 రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాకారులకు, కళలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. మన ప్రాచీన, సంస్కృతి, సాంప్రదాయ కళలను, పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా ప్రోగ్రామ్స్ మరింత ఘనంగా నిర్వహించుకోవచ్చని, దీనికి కావలసిన సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, పలు ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో'బల్లల పండుగ లో పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 18:** చారిత్రక రాజమహేంద్రవరంలోని శేషయ్య మెట్ట రజక కళ్యాణ మండపం నందు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన 'బల్లల పండుగ' మహోత్సవంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఆయన గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానికులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, తరతరాలుగా వస్తున్న 'బల్లల పండుగ' వినూత్న సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయన్నారు .వృత్తిధర్మాన్ని కాపాడుకుంటూనే స్థానిక ఉత్సవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రజకులు ఆర్థికంగా నిలదొక్కుకొని మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. అధునాతన సౌకర్యాలతో ధోబీఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గోదావరి తీర ప్రాంతాన్ని, చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. శేషయ్య మెట్ట ప్రాంత ప్రజలు మంత్రి దుర్గేష్ కి ఘనస్వాగతం పలికారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు , పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ద

## జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,జనవరి 18 :** తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అన్నారు. నందమూరి 30వ వర్ధంతి సందర్భంగా, నగరం లో
తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి టీడీపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను విశ్వవ్యాప్తంగా చాటిన మహానటుడిగా, రాజకీయ రంగంలో పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి సంస్కరణలు తీసుకొచ్చిన యుగపురుషుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మహిళల గౌరవం, స్వాభిమానాన్ని కాపాడే దిశగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలుగు ఆడపడుచుల అన్నగా ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన సేవలను గుర్తించి, కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవి యాదవ్, కొత్తల కిషోర్, సిర్రా ప్రకాష్, కొప్పిశెట్టి రాంబాబు, ఎలిశెట్టి తాటబాబు, గోర్సా సత్యనారాయణ, సూరిబాబు, దేవుడు, చిన్ని, సూర్యనారాయణ, బొత్స రామారావు, నిర్మల్ కుమార్ యాదవ్, బొమ్మనవొయ్న నాగేంద్ర నాథ్, వనచర్ల సుజాత, సిద్దబస్తుల సునీత, సావిత్రి, పైలా కుమారి తదితరులు పాల్గొన్నారు

## నామా కొండబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 18:**మండలంలోని తాడిపూడిలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నామా కొండబాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడిపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చాగల్లులో ఎన్టీఆర్ వర్ధంతి





**వృద్ధులకు దుస్తులు పంపిణీ**

**చాగల్లు, పెన్ పవర్, జనవరి 18:**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా చాగల్లులో పలువురు నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలను, అభివృద్ధిని తెలిపారు. అనంతరం ఆళ్ళ జానకి రామయ్య లయన్స్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆళ్ళ హరిబాబు, కొవ్వూరు ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ ఎంపిపీ, సర్పంచ్ కేతా సాహెబ్, పార్టీ మండల మాజీ ప్రెసిడెంట్ నందిగం శ్రీను, మండల రైతు విభాగం అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్, పార్టీ మండల ప్రెసిడెంట్ చిటికిన పెంటారావు, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దొంగ రామకృష్ణ, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన కంటే తేజ..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 18:** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో పలు కుటుంబాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు కంటే వినయ్ తేజ పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాజీ ఎంపిటిసి పిట్టా కృష్ణ మాతృమూర్తి ఇటివలె మృతి చెందారని వార్త విని పిట్టా కృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా టిడిపి నాయకులు పెనుగుల శు భకరరావు తండ్రి మరణించిన వార్త తెలుసుకుని వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు వినయతేజ అభిమానులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈనెల 20 నుంచి విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

**రాజమహేంద్రవరం పెన్ పవర్, జనవరి 18**:విద్యుత్ చార్జీల (టారిఫ్)పై 202627 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయడంపై ప్రజా భిప్రాయాలను తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించ నున్నట్లు తూర్పుగోదావరి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్ ఆదివారం తెలిపారు.
ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు సమర్పించిన టారిఫ్ పిటిషన్లపై విద్యుత్ వినియోగదారులు, రైతులు, పరిశ్రమలు, వ్యాపారులు, వినియోగదారుల సంఘాల అభిప్రాయాలు సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు గోదావరి గట్టు వద్ద ఉన్న సర్కిల్ కార్యాలయం, నిడదవోలు, రాజమండ్రి డివిజన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చనన్నారు.
ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జనవరి 20న తిరుపతిలో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జనవరి 22, 23 తేదీల్లో విజయవాడలో, జనవరి 27న కర్నూలులో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు వ్యక్తం చేయదలచుకున్న వారు ముందస్తుగా సంబంధిత సర్కిల్, నిడదవోలు, రాజమండ్రి డివిజన్ కార్యాలయాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తిలక్ కుమార్ సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని సూపెరింటెండింగ్ ఇంజనీర్ కోరారు.

## అడవిలో భోంచేస్తే ఐదు వందల రూపాయలు ఫైన్



**వై రామవరం, పెన్ పవర్,జనవరి 18:** అడవిలో భోంచేస్తే 500 రూపాయలు అటవీ శాఖ అధికారులు ఫైన్ వేయడం ఎంతవరకు సమంజసం అని రంపచోడవరం నియోజకవర్గం భారత్ ఆదివాసి పార్టీ ఇన్చార్జి మద్దిటి అంజిరెడ్డి ఆరోపించారు.
ఒక ఆదివాసి కుటుంబం మారేడు మిల్లి ఏజెన్సీ ప్రాంతంలో రహదారి ప్రక్కన కూర్చుని భోంచేస్తుంటే సదరు కుటుంబాన్ని బెదిరించి ఫైన్ వేశారని తెలిపారు. ఇది ఆదివాసీల అందరిపై వేసిన ఫైన్ గా భావిస్తున్నామన్నారు. మారేడు మిల్లి అడవుల్లో
మందుబాబులు విచ్చలవిడిగా బ్రాందీ సీసాలు ప్లాస్టిక్ వ్యర్థాలు పారేస్తుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు, రహదారి ప్రక్కన కల్వర్టు పై కూర్చుని భోంచేస్తుంటే ఫైన్ వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అటవీ శాఖ అధికారుల కన్నా ఆదివాసీలు అడవిలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.ఈ సంఘటనపై రాజకీయ నాయకులు స్పందించవలసిన ఆవశ్యకత ఉందని అంజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా ప్రజలు సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలి-ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జనవరి 18:**ఆహ్లాదకరంగా, సంతోషంగా పండగ ముగించుకొని తిరుగు ప్రయాణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ఒక ప్రకటనలో పిలుపునిచ్చిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్.
సంక్రాంతి సంబరాలు ముగిశాయి, తూర్పుగోదావరి జిల్లా ప్రజలు తిరిగి తమ గమ్యస్థానాలకు బయలుదేరుతున్నారు. అయితే, మీ తిరుగు ప్రయాణం సంతోషంగా సాగాలని, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రయాణీకులు పాటించాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు ఇచ్చినారు. పండగ ముగించుకొని వారి గమ్య స్థానాలకు చేరుకొనే ప్రజలు రహదారి భద్రత నియమాలను పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలని అన్నారు. ఇది రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉండే సమయం కాబట్టి వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, గమ్యాన్ని వేగంగా చేరడం కంటే గమ్యం క్షేమంగా చేరడం ముఖ్యం అని సూచించారు. వీలైనంత వరకు రాత్రిపూట ప్రయాణాలు చేయరాదన్నారు.
సుదీర్ఘ దూరం ప్రయాణించే వాహనదారులు, ముఖ్యంగా రాత్రి వేళల్లో నిద్రమత్తుగా లేదా అలసటగా అనిపిస్తే వెంటనే వాహనాన్ని బస్ స్టే వంటి సురక్షితమైన చోట ఆపి విశ్రాంతి తీసుకోమని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి తెలిపారు. మద్యం సేవించి గాని, సెల్ ఫోన్ మాట్లాడుతూ గాని వాహనాలు నడపరాదన్నారు. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించేవారు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తమ విలువైన వస్తువులను, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మీ ప్రయాణ మార్గంలో ఎక్కడైనా, ఏదైనా ఇబ్బంది కలిగిన లేదా ప్రమాదం జరిగినా స్థానిక పోలీస్ స్టేషన్ లేదా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలకు లేదా డయల్ 112 కి సమాచారం అందించడం ద్వారా తూర్పుగోదావరి జిల్లా పోలీసుల తక్షణ సహాయం పొందవచ్చని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1033 నంబర్ ను కూడా సంప్రదించవచ్చునని అన్నారు. పండుగ తెచ్చిన ఉత్సాహం ప్రయాణంలోనూ కొనసాగాలని, తొందరపాటుతో చేసే చిన్న పొరపాటు మీ కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగిల్చకూడదని, అందుకే ప్రయాణంలో క్రమశిక్షణ పాటించండి అని ఎస్పీ కోరారు.

## దేవి మహంకాళమ్మతల్లి 46వ వార్షిక జాతర ఉత్సవాలులో 4వ రోజు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 18.**తాడేపల్లిగూడెం, కొబ్బరితోటలో వేంచేసియున్న శ్రీదేవి మహంకాళమ్మతల్లి 46వ వార్షిక జాతర ఉత్సవాలులో బాగంగా 4వ రోజు ది.18.01.2026, ఆదివారం, రాత్రి 7.00 గంటలకు శ్రీ నవ్య ఈవెంట్స్, తణుకు వారిచే మ్యాజిక్ షో, మిమిక్రీ, మాట్లాడేబొమ్మ కార్యక్రమం ఆర్గనైజర్ శ్రీ లక్ష్మీ ప్రసన్నదేవి (జాతీయ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి మహిళా మెజిషియన్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మ్యాజిక్ షో,మిమిక్రీ మరియు మాట్లాడే బొమ్మ కార్యక్రమాలు ఆద్యంతం పిల్లల్ని, పెద్దల్ని అలరిస్తూ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ,మానవతా సేవాసంస్థ, తాడేపల్లిగూడెం అద్యక్షులు శ్రీ జనపనేని రాజేంద్రగారు, సభ్యులు ఉడుమూడి శ్రీనివాసరాజు, పైడికొండల సింధు గారు, గట్టిం నవీన్ గారు, మాకా శ్రీనివాసుగారు తదితరులు విచ్చేసి అమ్మవార్ని సందర్శించుకున్నారు.
తాడేపల్లిగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గొర్రెల శ్రీధర్ గారు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మార్నీడి బాబ్జీ గారు అమ్మవార్ని దర్శించుకున్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అద్యక్షులు శ్రీ యెగ్గిన నాగబాబుగారు మరియు కమిటీ సభ్యులు ఆద్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## ఏలేశ్వరం మండలంలో.....
## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన టిడిపి శ్రేణులు.

* ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 18:** మండలంలో పలు గ్రామాల్లో దివంగత నేత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా టిడిపి శ్రేణులు ఆదివారం నివాళులు అర్పించారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు దనేకుల వీరభద్రం, ఓనుం మంగ శ్రీనివాస్,సంఘన ప్రబోజి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు బచ్చుల శివ, దనేకుల అదృష్టదీపుడు ఏర్పాటు చేసినటువంటి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సభకు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత ఎన్టీ రామారావు చిరస్మరణీయుడు అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు, సంస్కరణలు , ప్రవేశపెట్టిన పథకాలు ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల పెదబాబు, బస్సా ప్రసాద్, చిక్కాల లక్ష్మణరావు, కొప్పుల బాబ్జి, కొప్పిశెట్టి సూరిబాబు, నూకతాటి ఈశ్వరుడు తూర్పు లక్ష్మీపురం బోసు,వెలుగూరి హరే రామ్, బేరి ప్రభాకర్ ,జనసేన పార్టీ నాయకులు సాగి వెంకటరమణ, దొడ్డి శ్రీనివాస్, దొడ్డి దుర్గా ప్రకాష్, సాగి బంగారు రాజు, సాల వీరబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే ఏలేశ్వరం పట్టణంలో కాలేజీ రోడ్ లో జిల్లా శాఖ గ్రంథాలయ వద్ద, లింగవరం కాలనీ టిడిపి కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి లు
ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. అలాగే పాత బస్టాండ్ వద్ద, ఎన్టీఆర్ సెంటర్ వద్ద వైభోగుల సుబ్బారావు, బూర్ల సత్తిబాబు ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఆయా వేదికల వద్ద
వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమాల్లో కర్రోతు గాంధీ, వాగు రాజేష్, బుగతా శివ, మామిడి లలిత, పెంద్ర శ్రీను, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ,సామంతుల గోపి, రుచి రమేష్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్ టిఆర్ వర్ధంతి



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 18:**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 31 వ వర్ధంతి సందర్భంగా పుల్లేటికుర్రు పంచాయతీ దగ్గర ఆయనకు ఘన నివాళులర్పించారు. వక్కలంక బుల్లియగారి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 15 మంది మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లు, వార్డు సభ్యులు కత్తుల బాలస్వామి స్టీల్ బిందు బహుకరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ జల్లి బాలరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. బుల్లయ్య పార్టీని స్థాపించిన నాటినుండి ఎన్టీఆర్ అభిమానిగా పలు కార్యక్రమాలు చేపడతున్న మంచినాయకుడని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో
ఉప సర్పంచ్ వీరా రవి,
ఆకేళ్ళ సూరిబాబు, కత్తుల బాలస్వామి, ఎన్ ఎస్ ఎన్ వర్మ, బొట్టు బంగారం, జొన్నాడు శ్రీను గుండా బత్తుల భాస్కరరావు, నెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి, తెలుగు జాతి ఆత్మగౌరవం
## ఎన్టీఆర్ నాయకుల ఘన నివాళి

* కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి



**కాకినాడ, పెన్ పవర్,జనవరి 18** :తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో అంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,"తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్.పేదవాడి ఆకలి తీర్చేందుకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ రారాజుగా నిలిచారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అధికారాన్ని అందించిన సామాజిక సంస్కర్త ఎన్టీఆర్.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు ,జిల్లా పరిషత్ సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి ఏసుదాసు, మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, గ్రంధి బాబ్జీ, పంతాడి రాజు, పలివెల రవి, ఎం.డి. ఖాన్, రహీం, మెంటారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు,దేవు వెంకన్న, బత్తుల సత్యనారాయణ, చింతలపూడి రవి తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోదావరి రైల్వే స్టేషన్ సబ్ వే, కార్పొరేషన్ పార్కింగ్ స్థలాల ఆక్రమణలు





### ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు - రైల్వే, కార్పొరేషన్ ల ఆదాయానికి గండి
### పట్టించుకోని రైల్వే, కార్పొరేషన్ , పోలీసు శాఖలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 18:**క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల సందర్భంగా నగరంలో మెయిన్ రోడ్డు ప్రజలతోనూ, వాహనాలతోనూ, వ్యాపారాలతో ఇసుక వేస్తే రాలనంతగా జనంతో కిక్కిరిసిపో యింది. కనీసం మనిషి మనిషి నడిచి వెళ్లేందుకు కూడా ఎంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇక ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బంది తలెత్తగా , ఆటోలు, కార్ల సంగతి ఇక చెప్పక్కర్లేదు, అవి మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో పార్కింగ్ చేసుకుని మెయిన్ రోడ్ లోకి నడిచి రావలసి వచ్చింది. విపరీతమైన ట్రాఫిక్ జామ్ కు కారణం మెయిన్ రోడ్డు ఆక్రమణలేనని, వీటి వెనక పలు మాఫియా గ్యాంగులు పనిచేస్తున్నాయని విశ్వసనీయంగా తెలుస్తోంది. వీరి వెనుక స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు , కార్పొరేషన్ అధికారుల లోపాయికారి మద్దతు కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెయిన్ రోడ్డు అనగానే శివుడి విగ్రహం నుండి, కందకం రోడ్డు, నల్లమందు సందు, గుండు వారి వీధి , వంకాయల వారి వీధి, కంభం సత్రం వీధి, టి.నగర్ వీధులు మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు గత డిసెంబర్ నెల నుంచి సంక్రాంతి పండుగ రోజు వరకు మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాలన్నీ జనంతో కెక్కిరిసిపోయాయి. మెయిన్ రోడ్ లో సాధారణ రోజుల్లోనే ట్రాఫిక్ నియంత్రించడం చాలా కష్టంతో కూడుకున్నదని, ఇక పండుగ దినాల్లో పోలీసులు వైఫల్యం చెందారని విమర్శలు వస్తున్నాయి. మెయిన్ రోడ్ లో ట్రాఫిక్కు అంతరాయానికి ఫుట్ పాత్ లు, పార్కింగ్ స్థలాల ఆక్రమణలే ప్రధాన కారణమని విమర్శలు వస్తున్నాయి. కందకం రోడ్డు నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు ఆక్రమణల వ్యవహారంలో కొన్ని మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయని ఆరోపణలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ముఠాలు మెయిన్ రోడ్డు ను నాలుగైదు భాగాలుగా విభజించుకొని కార్పొరేషన్, రైల్వే స్థలాలను, ఫుట్పాత్ స్థలాలను ఆక్రమించుకొని చిరు వ్యాపారులకు తోపుడుబండ్ల , ఫుట్ పాత్, ప్లాట్ఫారం వ్యాపారులకు రోజువారీ, నెలవారి ప్రాతిపదికన లీజు, అద్దె రూపేణా సొమ్ము లు చేసుకుంటున్నాయిని విమర్శలు వస్తున్నాయి. సొమ్మొకడిది సోకొకడిది అన్న సామెత చందన కార్పొరేషన్, రైల్వే , ప్రభుత్వ, ప్రైవేటు పార్కింగ్ స్థలాలను అడ్డం పెట్టుకొని అద్దెలు రూపేనా ప్రైవేటు ముఠాలు అక్రమంగా ఆర్జిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని సంఘటనల్లో పెద్ద ,చిన్న దుకాణాలదారులే వాటి ముందున్న పార్కింగ్ స్థలాలను చిరు వ్యాపాలకి రోజువారి, నెలవారీ అద్దెకు ఇచ్చేస్తున్నారని, దాంతో జనం, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని , విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడి పోలీసులు నియంత్రించడానికి కూడా సాధ్యం కాలేని దుస్థితి నెలకొందని వాదనలు వస్తున్నాయి. వ్యాపారుల నుంచి ముడుపులు అందుతుండడంతో సంబంధిత పోలీసు, కార్పొరేషన్ అధికారులు ఉధాశీనం గా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా కందకం రోడ్డు, కోట గుమ్మం సెంటర్ లో గోదావరి రైల్వే స్టేషన్ అండర్ గ్రౌండ్ అడ్డాగా చేసుకొని గోదావరి రైల్వే స్టేషన్ సబ్వే (పాతవే) ను, కందకం రోడ్, కోటగుమ్మం, శివుడి విగ్రహం పరిసర ప్రాంతాలను కొందరు అరాచక శక్తులు రాజ్యమేలుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రాంతంలో దక్షిణ మధ్య రైల్వే అధికారుల అనుమతులు లేకుండా గోదావరి రైల్వే స్టేషన్ అండర్ గ్రౌండ్లో అనధికారికంగా ఏర్పాటు అయిన షాపుల నుంచి నెలకు ఒక్కొక్క షాపు నుంచి పది నుంచి 15 వేల రూపాయల వరకు అక్రమంగా వసూలు చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా ఇదే ముఠా కందకం రోడ్డు, కోటగుమ్మం సెంటర్లోనూ తోపుడు బండ్లు , ప్లాట్ఫారం వ్యాపారాలు చేసే వారి నుంచి నెలవారి అద్దెలు (మామూళ్ళు) రూ 3000 రూపాయలు వసూలు చేస్తు, లక్షలు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆర్జి స్తున్నారని తెలుస్తుంది. ఇలా ఇవ్వడా నికి వ్యతిరేకించిన వారిపై బ్లేడ్ బ్యాచ్ లు ,గంజాయి బ్యాచ్ లను ఉసిగోలిపి , కొట్లాటలు ,భౌతిక దాడులకు , దౌర్జన్యాలకు దిగుతున్నారని పలువురు చిరు వ్యాపార మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 14వ తేదీన అరాచక శక్తులు లో ఈ ప్రాంతంలో తోపుడు బండి నడుపుకోవాలంటే తమకు మామూలు చెల్లించాలని లేకపోతే బండి తీసేయాలని బెదిరించారని తాను ఒప్పుకోలేదని దాంతో తమ అక్క చెల్లెళ్ళ పైన , తమ అమ్మమ్మ మీద కూడా కొట్టారని మహిళా వ్యాపారులు వాపోయారు. ఈమేరకు త్రీ టౌన్ లో కేసు నమోదు అయిందన్నారు. తమకు పోలీస్ ల మద్దతు ఉందని, విర్రవీగుతున్నారు. మేం తలుచుకుంటే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరింపులకు కూడా చేస్తున్నారన్నారు. రైల్వే గోదావరి రైల్వే స్టేషన్ అడ్డగా చేసుకొని గంజాయి , నాటసారా విక్రయాలు, నెంబర్ బ్రాకెట్లు, పేకాటలు ఆసాంఘిక కార్యకలాపాలు చేస్తూ, రౌడీయిజం చెలయిస్తూ స్థానికులు, చిరు వ్యాపారులు చాలాసార్లు పిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని నిరాశ వ్యక్తం చేస్తున్నారు. తమ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కానీ, రైల్వే అధికారులు కానీ ఎలాంటి రుసుము, ఫీజు లు వసూలు చేయడం లేదన్నారు. అరాచక శక్తులను నియంత్రించాలని, వారి నుంచి ప్రాణ హాని ఉందని చిరు వ్యాపార మహిళలు భయాందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా పంచాయతీలు కూడా ఉంటాయి ఇకనైనా సంబంధిత రైల్వే, కార్పొరేషన్ పోలీసు శాఖలు సంయుక్తంగా మెయిన్ రోడ్డు పార్కింగ్ స్థలాల అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. చిరు వ్యాపారం నుంచి ఆదాయం లభించేలా కార్పొరేషన్ తగిన చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి



**గంగవరం, పెన్ పవర్, జనవరి 18:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలంలో కూటమి నాయకులు, కార్యకర్తలు గంగవరం రామాలయంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు రాష్ట్రాల ముద్దుబిడ్డ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజాహిత పాలన, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కూటమి నాయకుల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఆముదలబంధ ఎంపీటీసీ పండా ఆదినారాయణ,
అలాగే సీనియర్ నాయకులు కొమ్మ న. చిన్నారావు, నాగూర్, శేషు, మాజీ ఎంపీటీసీ కుంజం బుల్లియమ్మ, సారపు సత్యవేణి, టీడీపీ నాయకులు కనిగిరి సుభాష్, బైరా కృష్ణ, యెలుబండి రాఘవరెడ్డి, కనిగిరి నాని, దువ్వా అప్పలరెడ్డి, కోటం చింతలయ్య, పీరు స్వామిరెడ్డి, మడకం బుల్లిదొర, పామర్తి వీరబాబు పాల్గొన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు కుంజం శిద్దు సహా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సిడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు పుట్టినరోజు వేడుకలు



**పెన్ పవర్, జనవరి 18** మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ సీడబ్ల్యుసి మెంబర్ గిడుగు రుద్రరాజు పుట్టినరోజు వేడుకలు అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ అయితాబత్తుల సుభాషిని ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం మనోవికాస కేంద్రంలో పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి ప్రారంభించారు. అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు, బన్నులు, పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాసరావు, ఏఐసీసీ యార్లగడ్డ రవీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరు శర్మ, వస్కా బాబు, మహబూబ్ షకీలా, వాకపల్లి రాంబాబు, అరిగెల శ్రీరామ్మూర్తి, మండల అధ్యక్షులు పోలిశెట్టి హరిబాబు, అప్పల శ్రీ రామకృష్ణ, ఏ.రాధాకృష్ణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, దేవరపల్లి రాజేంద్ర బాబు, మాచవరపు శివన్నారాయణ, మహమ్మద్ ఇస్మాయిల్, ఆదుర్తి నారాయణమూర్తి, దొమ్మేటి వినోద్, అడపా మాచర రావు , అడబాల రాము, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 18**: జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 150 మంది టీడీపీ నాయకులు, రక్తదానం చేయగా ఈ రక్తాన్ని కాకినాడ శ్రీ యువసేన రక్త నిధి కేంద్రం సతీష్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు రక్తాన్ని ఇచ్చి శిబిరాన్ని ప్రారంభించారు. తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, ఎన్టీఆర్ వీరాభిమాని దాపర్తి సీతారామయ్య స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఒక ధ్రువతార ఎన్టీఆర్ కోల్పోయి 30 సంవత్సరాలు గడిచిందని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఇటువంటి మహనీయుడు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, వీరంరెడ్డి కాశిబాబు, తోట రవి, కుంచె రాజా, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, కంటిపూడి సత్యనారాయణ, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, క్లీన్ అండ్ బ్యూటిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, మండల మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి నాలుగు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 18** :ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై ప్రజల వినతులను స్వీకరిస్తారని తెలిపారు.అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓలు, డీటీలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. రైతులు మరియు సాధారణ ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సంబంధిత సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు ఎంపికైన దివ్యాంగ విద్యార్థులు

* సత్యం వాసంశెట్టి ఫౌండేషన్
* రూ.20,600 ఆర్థిక సాయం

**రామచంద్రపురం, పెన్ పవర్,జనవరి 18 :**
రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు భవిత కేంద్రంలో చదువుకుంటూ ఎవరెస్ట్ శిఖరం బేస్ క్యాంప్ శిక్షణకు ఎంపికైన దివ్యాంగ విద్యార్థులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. శిక్షణకు అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ. 20,600/– ఆర్థిక సహాయం అందించి విద్యార్థులను ప్రోత్సహించారు.
వివరాల్లోకి వెళితే, కాజులూరు భవిత కేంద్రంలో చదువుతున్న పితాని రూపాసాయి (9వ తరగతి), సి.హెచ్. వేణు శ్రీ (ఓపెన్ ఇంటర్), దాసరి శివ శేషాద్రి (9వ తరగతి) అనే ముగ్గురు దివ్యాంగ విద్యార్థులు సమగ్ర శిక్షా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్ శిక్షణకు ఎంపిక య్యారు.ఈ విషయాన్ని విద్యార్థులకు శిక్షణ అందిస్తున్న కోచ్ ఎం. జయ ప్రకాష్ రెడ్డి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం దృష్టికి తీసుకువచ్చారు. గండికోటలో నెలరోజుల శిక్షణ అనంతరం లడఖ్‌లో అడ్వెంచర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.దీనికి స్పందించిన మంత్రి సుభాష్ విద్యార్థులను అభినందిస్తూ, వారి రవాణా మరియు ఇతర ఖర్చుల కోసం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ. 20,600/– ఆర్థిక సహాయం అందించారు.దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించినందుకు విద్యార్థులు, కోచ్ జయ ప్రకాష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు ఎంపిక కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ పెంకె అన్నపూర్ణ, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సుందర్ స్థానంలో ఆల్ రౌండర్ కాకుండా స్పిన్నర్‌కు ఛాన్స్ ..



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. సెలెక్టర్లు అతని స్థానంలో లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను జట్టులోకి తీసుకున్నారు. వడోదరలో కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తున్నప్పుడు సుందర్ పక్కటెముకల కండరాల గాయానికి గురయ్యాడు. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించగా.. అతను బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్తాడని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా శుక్రవారం ప్రకటించారు. అయితే సుందర్ స్థానంలో ఇప్పుడు స్పెషలిస్ట్ స్పిన్నర్ ను ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారుతోంది.

స్వదేశంలో వరల్డ్ కప్ జరగడంతో టీమిండియాకు స్పిన్ ఆల్ రౌండర్ కంటే స్పెషలిస్ట్ స్పిన్నర్ అవసరం ఎక్కువగా ఉంది. పైగా సుందర్ ను రీప్లేస్ చేసే స్పిన్ ఆల్ రౌండట జట్టులో లేడు. కృనాల్ పాండ్య అంతర్జాతీయర్ క్రికెట్ ఆడి నాలుగు సంవత్సరాలు దాటింది. నేరుగా వరల్డ్ కప్ కు తీసుకొని వచ్చి ఆడించడం రిస్క్ అవుతోంది. మరోవైపు రియాన్ పరాగ్ రూపంలో స్పిన్ ఆప్షన్ ఉన్నప్పటికీ ఈ యువ క్రికెటర్ పూర్తి ఫిట్ నెస్ తో లేదని తెలుస్తోంది. ఈ సంగతి పక్కన పెడితే వరల్డ్ కప్ స్క్వాడ్ లో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి రూపంలో ఇద్దరు స్పిన్నర్లు మాత్రమే ఉన్నారు. స్వదేశంలో స్పిన్ ట్రాక్స్ ఉండడంతో సెలక్టర్లు బిష్ణోయ్ వైపే మొగ్గు చూపారు.

**తొలి వన్డే ఆడుతూ సుందర్ కు గాయం:**

ఆదివారం (జనవరి 11) వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో సుందర్ బౌలింగ్ చేస్తూ అసౌకర్యానికి గురయ్యాడు. 5 ఓవర్లు బౌలింగ్ చేసి 27 పరుగులు ఇచ్చి మ్యాచ్ మధ్యలోనే వైదొలిగాడు. ఆ తర్వాత బ్యాటింగ్ జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు 8వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. మ్యాచ్ తర్వాత సుందర్ కు ఎడమ పక్కటెముకలు గాయం అయినట్టు తేలింది. సుందర్ కు సైడ్ స్ట్రెయిన్ ఉందని మ్యాచ్ తర్వాత స్కాన్ కోసం వెళ్తాడని మ్యాచ్ తర్వాత కెప్టెన్ గిల్ తెలిపాడు. ఈ టూర్ లో టీమిండియా ప్లేయర్లకు గాయాల బెడద కొనసాగుతూనే ఉంది. తొలి వన్డేకు ముందు వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయపడి సిరీస్ మొత్తానికి దూరమైన సంగతి తెలిసిందే. అంతకముందు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ గజ్జల్లో గాయం కారణంగా కివీస్ తో జరగబోయే తొలి మూడు టీ20లకు దూరమయ్యాడు.

# RCB పట్టిందల్లా బంగారమే.. టీమిండియా యంగ్ ప్లేయర్ మ్యాచ్ విన్నింగ్ స్పెల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరింత పటిష్టంగా మారనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ ఐపీఎల్ 2026 మెగా ఆక్షన్ లో కొనుగోలు చేసిన ఇండియన్ యంగ్ ప్లేయర్ ప్రస్తుతం జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్ లో అదరగొడుతున్నాడు. శనివారం (జనవరి 17) బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో విహాన్ అద్భుతమైన స్పెల్ తో మ్యాచ్ ను గెలిపించాడు. ఛేజింగ్‌లో బంగ్లా 17.2 ఓవర్లకు 90/2తో పటిష్ట స్థితిలో నిలిచింది. ఈ టైమ్‌లో వర్షం వచ్చి గ్రౌండ్ చిత్తడిగా మారడంతో ఆట ఆగింది. దాంతో బంగ్లా టార్గెట్‌ను 29 ఓవర్లలో 165 రన్స్ గా సవరించారు. ఆట తిరిగి మొదలయ్యాక ఇండియా బౌలర్లు అద్భుత పెర్ఫామెన్స్ చేశారు. ఫిఫ్టీ పూర్తి చేసుకొని జోరు మీదున్న అజిజుల్ హకీం (51)ను ఔట్ చేసిన ఖిలాన్ పటేల్ కీలక బ్రేక్ ఇచ్చాడు. ఇక్కడ నుంచి విహాన్ మల్హోత్రా షో సాగింది. మల్హోత్రా ధాటికి సిద్దిఖీ (15), జిబాన్ (7) రిజాన్ (15), సుమియున్ (2) పెవిలియన్ బాట పట్టడంతో బంగ్లా 28.3 ఓవర్లలో 146 రన్స్‌కు ఆలౌటై ఓడిపోయింది. మ్యాచ్ ను గెలిసిపించిన విహాన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఓవరాల్ గా ఈ మ్యాచ్ లో విహాన్ మల్హోత్రా 4 ఓవర్లలో 14 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో 19 ఏళ్ళ విహాన్ ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బేస్ ప్రైస్ రూ. 30 లక్షలకు దక్కించుకుంది. గత సీజన్ లో జరిగిన మెగా ఆక్షన్ లో ఆర్సీబీ కొన్న ఆటగాళ్లు అందరూ అద్భుతంగా రాణించారు. ఈ సారి కూడా 2026 సీజన్ కు ముందు ఆర్సీబీ ప్లేయర్స్ ఆకట్టుకుంటున్నారు.

**బంగ్లాపై ఇండియా థ్రిలింగ్ విక్టరీ:**

అండర్-19 వరల్డ్ కప్‌లో యంగ్ ఇండియా వరుసగా రెండో విజయం సొంతం చేసుకుంది. ఓటమి ఖాయం అనుకున్న దశలో స్పిన్నర్ విహాన్ మల్హోత్రా (4/14) చేసిన మ్యాజిక్‌తో శనివారం జరిగిన గ్రూప్‌బి మ్యాచ్‌లో 18 రన్స్ తేడాతో (డక్‌వర్త్ లూయిస్) బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతో 49 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇండియా 48.4 ఓవర్లలో 238 రన్స్‌కు ఆలౌటైంది. అభిజ్ఞాన్ కుందు (112 బాల్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 80), యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (67 బాల్స్‌లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 72) సత్తా చాటారు. బంగ్లాదేశ్ పేసర్ అల్ ఫహాద్ (5/38) ధాటికి కెప్టెన్ ఆయుష్ మాత్రే (6), వేదాంత్ (0), విహాన్ (7), హర్వాన్ష్ (2), అంబరీష్ (5) పెవిలియన్‌కు క్యూ కట్టినా.. వైభవ్, కుందు జట్టును ఆదుకున్నారు. అనంతరం ఛేజింగ్‌లో బంగ్లా 17.2 ఓవర్లకు 90/2తో పటిష్ట స్థితిలో నిలిచింది. ఈ టైమ్‌లో వర్షం వచ్చి గ్రౌండ్ చిత్తడిగా మారడంతో ఆట ఆగింది. దాంతో బంగ్లా టార్గెట్‌ను 29 ఓవర్లలో 165 రన్స్ గా సవరించారు. 165 పరుగుల టార్గెట్ లో బంగ్లాదేశ్ 146 పరుగులు ఆలౌటైంది.

# కోహ్లీ వీరోచిత సెంచరీ... అయినా ఓడిపోయిన టీమిండియా... కివీస్ దే సిరీస్

- మూడో వన్డేలో టీమిండియాపై న్యూజిలాండ్ ఘన విజయం
- 1-2 తేడాతో వన్డే సిరీస్‌ను కోల్పోయిన భారత్
- విరాట్ కోహ్లీ అద్భుత శతకం వృథా
- డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ సెంచరీలతో చెలరేగిన కివీస్
- రాణించిన యువ ఆటగాళ్లు నితీశ్ రెడ్డి, హర్షిత్ రానా



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ జట్టు వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇండోర్ వేదికగా జరిగిన మూడో, చివరి వన్డేలో టీమిండియాపై 41 పరుగుల తేడాతో కివీస్ విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో చేజిక్కించుకుంది. విరాట్ కోహ్లీ అద్భుత శతకంతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు కివీస్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. డారిల్ మిచెల్ (137), గ్లెన్ ఫిలిప్స్ (106) అద్భుత శతకాలతో చెలరేగడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనంతరం 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. టాప్ ఆర్డర్ విఫలమైనా, విరాట్ కోహ్లీ (124) ఒంటరి పోరాటం చేశాడు. కాగా, కోహ్లీకి వన్డేల్లో ఇది 54వ సెంచరీ. అతనికి యువ ఆటగాళ్లు నితీశ్ కుమార్ రెడ్డి (53), హర్షిత్ రానా (52) అర్ధశతకాలతో అండగా నిలిచారు . అయినప్పటికీ, కీలక సమయంలో వికెట్లు కోల్పోవడంతో భారత్ 46 ఓవర్లలో 296 పరుగులకే ఆలౌట్ అయి ఓటమిపాలైంది.

కివీస్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్, జాకరీ ఫౌల్క్స్ చెరో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.



# చీరకట్టులో సంయుక్త అందాలు.. ఆ సోయగానికి ఫిదా!

సంయుక్త మీనన్.. పవన్ కళ్యాణ్ హీరోగా రానా కీలక పాత్రలో పోషిస్తూ వచ్చిన భీమ్లా నాయక్ సినిమాలో రానాకి జోడిగా.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇకపోతే పలు చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన ఈమె గత ఏడాది బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ సీక్వెల్ అఖండ 2 సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఇక ఈ ఏడాది శర్వానంద్ హీరోగా వచ్చిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో హీరోయిన్గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఈ సినిమా మంచి కామెడీ ఎంటర్టైన్మెంట్ మూవీ అని చెప్పవచ్చు.

ఇకపోతే ప్రస్తుతం సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన నేపథ్యంలో మరొకవైపు తన అందంతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా పట్టుచీర కట్టుకొని అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా భిన్నభిన్నమైన ఫోజులు ఇస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. సింపుల్ హెయిర్ స్టైల్ తో జడలో మల్లె పువ్వులు పెట్టుకొని చేతిలో తామర పువ్వు పట్టుకొని ఏదో ఆలోచిస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా పెద్ద జుంకాలతో తన అందాన్ని రెట్టింపు చేసుకున్న ఈమె మెడలో ఏమీ లేకపోయినా తన అందంతో అభిమానులను ఆకట్టుకుంది..మొత్తానికైతే సంయుక్త మీనన్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారుతున్నాయి. 2016లో పాప్ కార్న్ అనే మలయాళం చిత్రంతో హీరోయిన్గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తమిళ్, కన్నడ, తెలుగు సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది. భీమ్లా నాయక్ సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసారా సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తర్వాత కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సార్. ఈ సినిమాలో టీచర్ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత వచ్చిన విరూపాక్ష సినిమాలో మరోసారి తన నటనతో మంచి మార్కులు వేయించుకుందని చెప్పవచ్చు. హీరోయిన్గా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇందులో డెవిల్ పాత్రలో అందరిని భయపెట్టేసింది. అలా తన పర్ఫామెన్స్ తో మెప్పిస్తున్న ఈమె ఇప్పుడు నారి నారి నడుమ మురారి చిత్రంలో మరోసారి మెప్పించింది. ఇక ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు సినిమాలో నటిస్తోంది. ఇందులో మరో హీరోయిన్ నభా నటేష్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక తర్వాత మహారాగ్ని అనే హిందీ సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా రామ్ అనే మలయాళం చిత్రంలో నటిస్తున్న ఈమె.. బెంజ్ అనే తమిళ చిత్రంలో కూడా నటిస్తోంది. అంతేకాదు విజయ్ సేతుపతి, పూరీ జగన్నాథ్ కాంపినేషన్లో వస్తున్న స్లమ్ డాగ్ అనే సినిమాలో కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# అనీల్ 10వ సినిమా కోసం 50 రోజులా!

డైరెక్టర్లలో వేగంగా కథ రాసి సినిమా పూర్తి చేసే దర్శకుడు ఎవరు? అంటే మొన్నటి వరకూ అంతా డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పేరు జపించేవారు. కానీ పూరి ఫెయిల్యూర్స్ లో ఉండటంతో పాటు, స్పీడ్ కూడా తగ్గించడంతో? ఇప్పుడా స్థానాన్ని కోల్పోయారు. ఆ స్థానంలో హిట్ మెషిన్ అనీల్ రావిపూడి ఆక్రమించాడు. అనీల్ ఇప్పటి వరకూ తొమ్మిది సినిమాలు డైరెక్ట్ చేసాడు. అవన్నీ బ్లాక్ బస్టర్లే. కమర్శియల్ గా మంచి వసూళ్లను సాధించాయి. ఈ సినిమాల షూటింగ్ అంతా కూడా వేగంగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు. దాదాపు అన్ని సినిమాలు నెలల వ్యవధిలోనే పూర్తి చేసి రిలీజ్ చేసాడు. ఈ సినిమాల స్టోరీలు సిద్దం చేయడం కోసం అనీల్ తీసుకున్నది చాలా తక్కువ సమయమే. ఒకే ఒక్క సినిమా స్టోరీ సిద్దం చేయడం కోసం మూడు నెలలు సమయం కేటాయించిగా, మిగతా ఎనిమిది సినిమాలకు నెలలోపే కేటాయించాడు. ఇటీవలే రిలీజ్ అయిన -మన శంకరవరప్రసాద్ గారు- కథకు అనీల్ తీసుకున్న సమయం కేవలం 25 రోజులే. వైజాగ్ పార్క్ హోటల్ లో సిట్టింగ్ వేసి 25 రోజుల్లోనే స్టోరీ సిద్దం చేసి హైదరాబాద్ వచ్చాడు. ఇప్పుడాసినిమా వందల కోట్ల వసూళ్ల దిశగా దూసుకుపోతుంది. 25 రోజుల్లోనే ఇంత గొప్ప కథ రాసిన అనీల్ ఇంకా ఎక్కువ సమయం కేటాయిస్తే ఇంకా మంచి కథ రాస్తాడు కదా? అన్న సందేహం చాలా మందిలో ఉంది. కానీ అనీల్ అందుకు వ్యతిరేకం. తాను నమ్మిన ఫార్మెట్ ని మాత్రం ఎప్పటికీ వదలనంటున్నాడు. స్టోరీ విషయంలో రోజుల్లోనూ పూర్తి చేయాలన్నది అతడి ప్లాన్. ఈ నేపథ్యంలో అనీల్ 10వ సినిమా స్టోరీ అప్ డేట్ కూడా తెరపైకి వస్తోంది. ఈ సినిమా కోసం అనీల్ 50 రోజులు సమయం కేటాయించాలనుకుంటున్నాడుట. 45 నుంచి 50 రోజుల మధ్యలో పూర్తయ్యే అవకాశం ఉందంటున్నారు. అదే పార్క్ హోటల్ బీచ్ ముందు కూర్చుని స్టోరీ సిద్దం చేయనున్నాడు. మరో రెండు వారాల తర్వాత అనీల్ నేరుగా వైజాగ్ చేరుకుంటాడని సన్నిహితుల నుంచి తెలిసింది. ఈసారి కూడా కథ పరంగా చాలా సింపుల్ గానే ఉంటుందని..హీరో ఇమేజ్ ఆధారంగా స్టోరీ సిద్దం చేసే అవకాశాలున్నాయంటున్నారు. హీరో ఎవరు? అన్నది అనీల్ కూడా ఫిక్స్ అయ్యాడన్నది తాజా అప్ డేట్. అయితే ఆ హీరో పేరు మాత్రం రివీల్ చేయలేదు. స్టోరీ పూర్తయిన తర్వాత ఆ హీరోకి నేరేట్ చేసే వరకూ ఆ వివరాలు గోప్యంగా ఉంటాయంటున్నారు. ఈ కథలో కూడా హీరో ఇన్వాల్వ్ మెంట్ ఉండదని అనీల్ పూర్తి స్వేచ్ఛతో చేసే మరో ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ గానే ఉంటుందని అంటున్నారు. దీనికి సంబంధించి మరింత సమాచారం ఫిబ్రవరిలో బయటకు వచ్చే అవకాశం ఉంది. అయితే అనీల్ హీరోగా ఇప్పటికే కింగ్ నాగార్జునను ఫిక్సైనట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com